APTEL /26/A1193

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం – ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....



ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి : 1 సంచిక : 190 సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు పేజీలు : 8 సోమవారం 31 ఆగస్టు 2026 వెల : 05/-

## ప్రధాని మోదీకి అత్యున్నత
# పౌరపురస్కారం ప్రదానం చేసిన ఉజ్బెకిస్థాన్

- 'ఓలియ్ దరాజలీ దోస్తిలిక్' అవార్డును ప్రదానం చేసిన అధ్యక్షుడు మిర్జియోయెవ్
- 30కి పైగా అంతర్జాతీయ అవార్డులు అందుకున్న భారత నేతగా మోదీ రికార్డు
- తాష్కెంట్‌లో ఇరు దేశాల మధ్య ప్రతినిధుల స్థాయి చర్చలు
- ఉజ్బెకిస్థాన్‌లో ప్రత్యేక యోగా సెషన్‌ను వీక్షించిన ప్రధాని



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఖాతాలో మరో అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని చేర్చుకున్నారు. మధ్య ఆసియా దేశమైన ఉజ్బెకిస్థాన్ తమ దేశ అత్యున్నత పురస్కారమైన 'ఓలియ్ దరాజలీ దోస్తిలిక్' ఆర్డర్‌తో ఆయన్ను సత్కరించింది. ఆదివారం తాష్కెంట్‌లో జరిగిన కార్యక్రమంలో ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షావ్కత్ మిర్జియోయెవ్ ఈ పురస్కారాన్ని మోదీకి ప్రదానం చేశారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ గౌరవం దక్కింది. ఈ పురస్కారంతో, ప్రధాని మోదీ ప్రపంచవ్యాప్తంగా

2లో

## మూడు దశాబ్దాల
# నిరీక్షణకు తెర

- రేపు వెలిగొండ పండుగ వద్ద కలుసుకుందాం: సీఎం చంద్రబాబు ట్వీట్
- మార్కాపురంలో కొత్త చరిత్ర ఆవిష్కృతం కాబోతోందన్న సీఎం చంద్రబాబు
- 30 ఏళ్ల వెలిగొండ కలను నిజం చేస్తున్నామన్న ముఖ్యమంత్రి
- నల్లమల కొండల గుండా నల్లమల సాగర్‌లోకి కృష్ణా జలాలు

మార్కాపురం, ఆగస్టు 30 : మార్కాపురం జిల్లా గడ్డపై సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టబోతున్నట్లు ముఖ్య మంత్రి చంద్రబాబు ప్రకటించారు. మూడు జిల్లాల్లోని లక్షలాది మంది ప్రజల భవిష్యత్తుకు తొలి అడుగు పడనుందని, రేపు కొత్త చరిత్ర ఆవిష్కృతం కాబోతోందని ఆయన తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. కరవు పీడిత ప్రాంత ప్రజలు మూడు

2లో



## విజయసాయిరెడ్డిని
# కేఏ పాల్‌తో పోల్చిన బొత్స

▶▶ వైసీపీలో సజ్జల నెంబర్ 1, జగన్ నెంబర్ 2 అంటూ విజయసాయి వ్యాఖ్యలు



అమరావతి, ఆగస్టు 30 : మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు వైసీపీ నాయకత్వాన్ని తీవ్ర ఆగ్రహానికి గురిచేశాయి. వైసీపీలో సజ్జల రామకృష్ణారెడ్డి నెంబర్ 1 అని, జగన్ నెంబర్ 2 అని ఆయన వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. ఈ క్రమంలో, పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. విజయసాయి రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "విజయసాయి రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలను పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని నేను స్పష్టంగా చెబుతున్నాను. ఆయన మాటలను సీరియస్‌గా తీసుకోవాల్సిన పని లేదు. రాజకీయాల్లో ఇలాంటి వాళ్ళు వస్తూ పోతూ ఉంటారు. ఇంతకుముందు మనకు కేఏ పాల్ ఒకరు ఉండేవారు,

2లో

## వెలిగొండ ప్రాజెక్టు
# ట్రయల్ విజయవంతం

- హెడ్ రెగ్యులేటర్‌కు చేరుకున్న కృష్ణా జలాలు
- సంతృప్తికరంగా ముగిసిన వెలిగొండ ప్రాజెక్టు ట్రయల్ రన్
- కొల్లం వాగు వద్ద గేట్లు ఎత్తి సొరంగంలోకి కృష్ణా జలాల విడుదల
- రేపు ప్రాజెక్టును జాతికి అంకితం చేయనున్న సీఎం చంద్రబాబు
- ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల కరవు ప్రాంతాలకు తీరనున్న నీటి కష్టాలు

ప్రకాశం, ఆగస్టు 30 : ప్రకాశం జిల్లాతో పాటు పలు జిల్లాల దశాబ్దాల సాగు, తాగునీటి కలను సాకారం చేసే పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టులో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. ప్రాజెక్టు మొదటి దశకు సంబంధించి అధికారులు ఆదివారం నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతమైంది. సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టును అధికారికంగా ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు. ఈ చారిత్రాత్మక ఘట్టంతో కరవు సీమలో ఆనందం వెల్లివిరుస్తోంది. ఆదివారం ఉదయం అధికారులు కొల్లం వాగు వద్ద ప్రాజెక్టు గేట్లను ఎత్తి సొరంగ మార్గంలోకి కృష్ణా జలాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా గేట్ల పనితీరు, సొరంగంలో నీటి ప్రవాహ వేగాన్ని, నీటి తరలింపు ప్రక్రియను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. సొరంగంలో పరుగులు




తీసిన కృష్ణా జలాలు గంటవానిపల్లి క్రాస్ హెడ్ రెగ్యులేటర్‌కు చేరుకున్నాయి. ముందుజాగ్రత్త చర్యగా రెగ్యులేటర్ వద్ద సైరన్ మోగించి సమీప ప్రజలను అప్రమత్తం చేశారు. ట్రయల్ రన్ విజయవంతం కావడంతో అధికారులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం

2లో

## గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం
# కుమార్తె వివాహానికి హాజరైన చంద్రబాబు



అమరావతి, ఆగస్టు 30 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ పార్టీ నేతల ఇళ్లలోని శుభకార్యాలకు హాజరయ్యారు. ఆదివారం ఒకే రోజు రెండు వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివరాల్లోకి వెళ్తే, అనంతపురం జిల్లా గుంతకల్లు టీడీపీ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుమార్తె విద్య, అనంతపురం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడి కుమారుడు శివరాజుల వివాహం ఆదివారం ఘనంగా జరిగింది. అనంతపురం పట్టణంలోని ఎమ్‌వైఆర్ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన ఈ వేడుకకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా

2లో

## 169 కి.మీ వేగంతో
# జలప్రళయం దూసుకొస్తే ఇంకేం మిగులుతుంది!



- నేపాల్‌లో విరిగిపడిన భారీ మంచు కొండ
- గిరాంగ్ పోర్ట్‌ను పూర్తిగా తుడిచిపెట్టిన ప్రవాహం
- గంటకు 169 కిలోమీటర్ల వేగంతో దూసుకొచ్చిన వరద
- నదిలో పడటంతో 300 అడుగుల ఎత్తున ఎగిసిపడిన అలలు
- శాస్త్రవేత్తల నివేదికలో వెల్లడైన విపత్తు వివరాలు

నేపాల్‌లోని హిమాలయ పర్వత శ్రేణుల్లో ఊహించని రీతిలో పెను విపత్తు సంభవించడం తెలిసిందే. ఆ జలప్రళయం 700కి పైగా ప్రాణాలను బలిగొంది. సహాయక చర్యలు కొనసాగేకొద్దీ మృతుల సంఖ్య పెరుగుతోంది. భారీ మంచు దిబ్బ (గ్లేసియర్) కుప్పకూలడంతో ఏర్పడిన ప్రచండమైన ప్రవాహం ఓ ప్రాంతాన్ని పూర్తిగా తుడిచిపెట్టేసింది. గంటకు 169 కిలోమీటర్ల వేగంతో దూసుకొచ్చిన ఈ మంచు, రాళ్ల వరద సృష్టించిన బీభత్సం వివరాలను శాస్త్రవేత్తలు తమ నివేదికలో వెల్లడించారు. వారి కథనం ప్రకారం, లాంగ్‌టాంగ్ లిరుంగ్ పర్వత శ్రేణిలో సుమారు 16,700 అడుగుల ఎత్తు నుంచి ఓ భారీ మంచు శిఖరం విరిగిపడింది. దాదాపు 1.5 కిలోమీటర్ల వెడల్పు ఉన్న ఈ మంచు పర్వతం, భారీగా రాళ్ళు, మట్టి సహా సమీపంలోని నదిలో కుప్పకూలింది. దీంతో నదిలో సుమారు 300 అడుగుల ఎత్తున ఓ రాకాసి అల ఏర్పడింది. ఈ భీకర ప్రవాహం అసాధారణ వేగంతో పర్వత లోయల గుండా ప్రయాణించింది. గంటకు

2లో

## అదే పెద్దపులి
# మళ్లీ వచ్చింది

- పోలవరం ప్రాజెక్టు వద్ద భయాందోళనలో ప్రజలు



పోలవరం, ఆగస్టు 30 : ఏలూరు జిల్లాలోని పోలవరం ప్రాజెక్టు సమీపంలో పెద్దపులి సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. ప్రాజెక్టు పరిధిలోని దేవరగొండి జంట టన్నెళ్ల వద్ద పులి తిరుగుతుండటంతో స్థానిక గ్రామ ప్రజలు, ప్రాజెక్టు సిబ్బంది భయాందోళనలకు గురవుతున్నారు. రెండు దూడలను చంపేయడంతో ఈ భయం మరింత పెరిగింది. అటవీ శాఖ అధికారులు వెంటనే

2లో

## సహజ జీవనమే ఆరోగ్యానికి
# శాశ్వత పునాది

– డాక్టర్ మంతెన సత్యనారాయణరాజు



ప్రకృతికి అనుగుణంగా జీవిస్తూ, శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక సమతుల్యతను సాధించినప్పుడే సంపూర్ణ ఆరోగ్యకరమైన జీవితం సాధ్యమవుతుందని ప్రముఖ ప్రకృతి వైద్య నిపుణుడు డా. మంతెన సత్యనారాయణ రాజు పేర్కొన్నారు. ఆధునిక జీవనంలో టెక్నాలజీ వాడకంలో సమతుల్యత పాటించడం కూడా అత్యంత కీలకమని నిపుణులు సూచించారు. తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో ఆయుష్, టీటీడీ సంయుక్త ఆధ్వర్యంలో

2లో

# ఈ నెల 31వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం నిర్వహిస్తాం..

**-జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**



మచిలీపట్నం, (నేటి శుభోదయ న్యూస్) ఆగస్టు 30 : ఈ నెల 31వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా మీకోసం – ప్రజా సమస్యల పరిష్కార వేదిక– కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చున్నారు. మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చన్నారు. అలాగే అర్జీదారులు ఎవవఎసీయి.ఎ.ఖజా.గ్రజీజ.అఅ వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. అలాగే అర్జీదారులు క్యూఆర్ కోడ్ ద్వారా కూడా స్పందన తెలియజేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆర్టీవో కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ లు కూడా యధా విధంగా జరుగుతాయి కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కలెక్టర్ కోరారు.

# ఈ నెల 31న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



విజయవాడ, (నేటి శుభోదయ న్యూస్) ఆగస్టు 30 : జిల్లా ప్రజల సమస్యలకు వేగవంతమైన, పారదర్శకమైన పరిష్కారం అందించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. దీనిలో భాగంగా కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఆగస్టు 31 సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొని ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా ఈ వేదిక ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించే సమయంలో పేరు, పూర్తి చిరునామా, మొబైల్ నంబర్‌తో పాటు సమస్యకు సంబంధించిన సమగ్ర వివరాలను స్పష్టంగా పొందుపరచాలని కలెక్టర్ సూచించారు. సమస్యకు సంబంధించిన ఆధార పత్రాలు, ఇతర సంబంధిత డాక్యుమెంట్లను అర్జీతో పాటు జతచేయాలని తెలిపారు. ఇప్పటికే ఇదే సమస్యపై గతంలో ఫిర్యాదు చేసిన వారు తమ పాత అర్జీ రశీదు/ఫిర్యాదు రసీదును వెంట తీసుకురావాలని సూచించారు. దీనివల్ల పాత ఫిర్యాదు వివరాలను పరిశీలించి, తదుపరి చర్యలను వేగంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు తమ అర్జీల స్థితిగతులను సులభంగా తెలుసుకునేలా ప్రభుత్వం ఎస్ఎంఎస్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఫిర్యాదు పరిష్కార ప్రక్రియకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్‌కు వ్యక్తిగతంగా హాజరై అర్జీ సమర్పించలేని ప్రజలు కూడా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం అందిస్తున్న 1100 టోల్‌ఫ్రీ కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ఎవవఎసీయి.ఎ.ఖజా.గ్రజీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా తమ ఫిర్యాదులను నమోదు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. అర్జీల స్వీకరణ ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకు డివిజన్, మండల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. తమ ప్రాంతానికి సమీపంలోని సంబంధిత కార్యాలయాలను ప్రజలు సంప్రదించి సమస్యలను నమోదు చేసుకోవచ్చని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు.

# గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుమార్తె వివాహానికి హాజరైన చంద్రబాబు

హాజరయ్యారు. వేదికపైకి వెళ్లి నూతన దంపతులు శివరాజు–విద్యలను మనసారా ఆశీర్వదించి, వారికి ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇరు కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. ముఖ్యమంత్రి రాకతో వివాహ ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. అనంతరం, తన పర్యటనలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గానికి వెళ్లిన చంద్రబాబు, అక్కడ కూడా మరో వివాహ వేడుకలో పాలుపంచుకున్నారు. స్వర్గీయ పీఆర్ మోహన్ - ఇందిర దంపతుల కుమార్తె డింపుల్, రాజేష్‌ల వివాహానికి హాజరై నూతన జంటను ఆశీర్వదించారు.

# వెలిగొండ ప్రాజెక్టు ట్రయల్ విజయవంతం

చేశారు. శ్రీశైలం జలాశయం ముందు భాగం నుంచి సుమారు 43.5 టీఎంసీల కృష్ణా వరద జలాలను తరలించి, నల్లమల సాగర్‌లో నిల్వ చేయడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. దీని ద్వారా ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని కరువు పీడిత, ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించనున్నారు. ముఖ్యంగా మార్కాపురం వంటి పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజల నీటి కష్టాలకు ఈ ప్రాజెక్టుతో శాశ్వత పరిష్కారం లభించనుంది. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.

# సహజ జీవనమే ఆరోగ్యానికి శాశ్వత పునాది

'యోగ, ప్రకృతి వైద్యంతో ఆరోగ్య పరిరక్షణ' అనే అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమం ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా డా. మంతెన సత్యనారాయణ రాజు మాట్లాడుతూ, ఆధునిక జీవనశైలి, మారిన ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ తగ్గడం, విశ్రాంతి లోపించడం వంటి కారణాలతో ప్రజలు అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సహజమైన ఆహారం, స్వచ్ఛమైన నీరు, శుభ్రమైన గాలి, తగినంత విశ్రాంతి అనే నాలుగు అంశాలను 'ఆరోగ్య సంజీవని'గా ఆయన అభివర్ణించారు. వ్యాధులు వచ్చిన తర్వాత బాధపడటం కన్నా, ముందు నుంచే సరైన జీవన విధానాన్ని అలవర్చుకోవడం శ్రేయస్కరమని హితవు పలికారు. బెటర్ లివింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ డిజిటల్ వెల్‌నెస్ వైస్ ప్రెసిడెంట్ బాలకృష్ణ మాట్లాడుతూ, శారీరక ఆరోగ్యానికి ఎంత ప్రాధాన్యం ఇస్తామో, భావోద్వేగ ఆరోగ్యంపైనా అంతే శ్రద్ధ చూపాలని అన్నారు. ఒత్తిడి, ఆందోళన, కోపం వంటి ప్రతికూల భావోద్వేగాలను నియంత్రించుకుని, సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలన్నారు. రోజూ కొంత సమయం యోగా, ధ్యానానికి కేటాయించడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా వినియోగంలో సమతుల్యత పాటించడం అత్యవసరమని బాలకృష్ణ సూచించారు. టెక్నాలజీకి అధిక సమయం కేటాయించకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులతో గడపడం, ప్రకృతితో మమేకమవడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని వివరించారు.

శారీరక ఆరోగ్యం, భావోద్వేగ సమతుల్యత, డిజిటల్ వెల్‌నెస్ అనే మూడింటిని సమన్వయం చేసుకున్నప్పుడే ఆనందమయ జీవితం సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సంక్షేమ విభాగం డిప్యూటీ ఈవో శ్రీ ఆనందరాజు, ఎస్వీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ శ్రీ భూపతి నాయుడు, ఇతర అధికారులు, టీటీడీ ఉద్యోగులతో పాటు నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధాని మోదీకి అత్యున్నత పౌర పురస్కారం ప్రదానం చేసిన ఉజ్బెకిస్థాన్

అత్యధిక అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్న భారత నేతగా తన రికార్డును మరింత పదిలం చేసుకున్నారు. ఇప్పటివరకు ఆయన 30కి పైగా ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారాలు, గౌరవ డాక్టరేట్లు అందుకున్నారు. గత జులైలోనే ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ఆ దేశ అత్యున్నత పురస్కారం 'బింటాంగ్ ఆదిపుర్న'ను మోదీకి బహూకరించిన విషయం తెలిసిందే. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఉజ్బెకిస్థాన్ వెళ్లిన ప్రధాని మోదీకి తాష్కెంట్‌లో ఘన స్వాగతం లభించింది. అధ్యక్షుడు మిర్జియోయెవ్ స్వయంగా మోదీకి స్వాగతం పలికారు. అనంతరం ఇరు నేతల మధ్య ప్రతినిధుల స్థాయి చర్చలు జరిగాయి. ఈ సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తన పర్యటనలో భాగంగా, ప్రధాని మోదీ ఓ ప్రత్యేక యోగా సెషన్‌ను వీక్షించారు. ఉజ్బెకిస్థాన్‌కు చెందిన 52 మంది యోగా అభ్యాసకులు ఇందులో పాల్గొన్నారు. వారి ప్రదర్శనను ప్రశంసించిన మోదీ, ఉజ్బెకిస్థాన్‌ను యోగాతో అనుసంధానిస్తున్నందుకు అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. 'ఉజ్బెకిస్థాన్ యోగాను ప్రేమిస్తోంది!' అంటూ ఈ వీడియోను తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. ఈ ఏడాది జూన్‌లో అహ్మదాబాద్‌లో జరిగిన ప్రపంచ యోగాసన ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్న ఆరుగురు క్రీడాకారులు కూడా ఈ ప్రదర్శనలో ఉండటం విశేషం.

# మూడు దశాబ్దాల నిరీక్షణకు తెర

దశాబ్దాలుగా కంటున్న వెలిగొండ కల, కృష్ణమ్మ జలాలతో కళ్లముందు నిజం కాబోతోందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. పశ్చిమ ప్రకాశం ప్రజల కష్టాలు తీర్చాలన్న సంకల్పంతో 1996లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు మొదటి దశను పూర్తి చేసి, ప్రారంభించే అవకాశం రావడం తనను భావోద్వేగానికి గురిచేస్తోందని, మనసుకు ఎంతో సంతోషాన్ని ఇస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వెలిగొండ కేవలం ఒక ప్రాజెక్టు కాదని, కరువుతో పోరాడిన రైతుకు భరోసా అని, ఫ్లోరైడ్ బాధిత కుటుంబాలకు ఆరోగ్య భద్రత అని, వలస వెళ్లిన యువతకు సొంతగడ్డపై భవిష్యత్తును ఇచ్చే ప్రగతి మార్గమని ఆయన అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు మొదటి దశ ద్వారా 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి సురక్షిత తాగునీరు అందుబాటులోకి వస్తుందని చంద్రబాబు వివరించారు. ఈ మహాయజ్ఞం కోసం తమ భూములను, ఇళ్లను, పుట్టి పెరిగిన ఊళ్లను త్యాగం చేసిన 11 గ్రామాల నిర్వాసితులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. నల్లమల కొండలను చీల్చుకుంటూ నల్లమల సాగర్‌లోకి కృష్ణమ్మ జలాలు దూసుకువస్తాయని, ఆ ప్రాంత ప్రజల దశాబ్దాల నీటి కష్టాలను సమూలంగా కడిగేస్తాయని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు. రేపటి నుంచి మొదలయ్యే వెలిగొండ జలసిరులు ఆ ప్రాంత అభివృద్ధికి కొత్త రెక్కలు తొడుగుతాయని అన్నారు. ఈ చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని 'వెలిగొండ పండుగ' వద్ద కలుద్దామంటూ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.

# 169 కి.మీ వేగంతో జలప్రళయం దూసుకొస్తే ఇంకేం మిగులుతుంది!

169 కిలోమీటర్ల వేగంతో దూసుకొచ్చిన ఈ మంచు, బురద, రాళ్ల మిశ్రమ ప్రవాహం ధాటికి దాని మార్గంలోని గిరాంగ్ పోర్ట్ అనే ప్రాంతం పూర్తిగా జలసమాధి అయింది. క్షణాల్లోనే ఈ ప్రాంతం రూపురేఖలు లేకుండా సర్వనాశనమైందని శాస్త్రవేత్తలు వివరించారు. హిమాలయాల్లో వాతావరణ మార్పుల కారణంగా ఇలాంటి విపత్తులు సంభవిస్తున్నాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అదే పెద్దపులి మళ్లీ వచ్చింది

రంగంలోకి దిగి పులిని బంధించేందుకు చర్యలు చేపట్టారు. వివరాల్లోకి వెళితే, శనివారం రాత్రి పోలవరం ప్రాజెక్టు పాత దేవరగుండి టన్నెల్ వద్ద ఉన్న రెగ్యులేటర్ సమీపంలో స్థానికులు పులిని గమనించారు. అక్కడే ఉన్న రెండు దూడలపై అది దాడి చేసి చంపేసింది. ఈ ఘటనతో సమీప గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు లోనయ్యారు. ఆదివారం ఉదయం ముంపు గ్రామమైన దేవరగొండిలోని జంట టన్నెళ్ల వద్ద కూడా పులి కదలికలను అధికారులు గుర్తించారు. దీంతో అప్రమత్తమైన అటవీ శాఖ అధికారులు ప్రాజెక్టు ఇంజనీర్లు, ఏజెన్సీ ప్రతినిధులు, స్థానికులకు హెచ్చరికలు జారీ చేశారు. రాత్రి సమయాల్లో ఒంటరిగా బయటకు రావద్దని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**గతంలో పట్టుబడి, మళ్లీ ప్రత్యక్షం**

ఈ ఏడాది జనవరిలో ఛత్తీస్‌గఢ్ అడవుల నుంచి ఏలూరు జిల్లా కుక్కునూరు మండలంలోకి ప్రవేశించిన ఈ పులి, అప్పట్లో బుట్టాయగూడెం, కొయ్యలగూడెం మండలాల్లోనూ సంచరించి కలకలం రేపింది. ఆ తర్వాత తూర్పుగోదావరి జిల్లా అడవుల్లోకి వెళ్లింది. రాయవరం సమీపంలో దీని సంచారం ఎక్కువ కావడంతో, పుణే నుంచి వచ్చిన ప్రత్యేక బృందం ఫిబ్రవరిలో దీనిని సురక్షితంగా పట్టుకుంది. అనంతరం పులిని విశాఖపట్నం జూకు తరలించి, ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఆధునిక కాలర్ ఐడీని అమర్చారు. పోలవరం ప్రాంతంలోని పాపికొండల అభయారణ్యంలో దానిని తిరిగి వదిలిపెట్టారు. అయితే, అది అభయారణ్యానికే పరిమితం కాలేదు. ఏప్రిల్ 14న గోదావరి నదిని దాటి కొట్టూరు ముంపు గ్రామంలోకి ప్రవేశించి, అప్పటి నుంచి ఏలూరు, పోలవరం, తూర్పుగోదావరి జిల్లాల మధ్య సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోంది.

# విజయసాయిరెడ్డిని కేప పాల్‌తో పోల్చిన బొత్స

ఆయన ఏదేదో మాట్లాడుతుండేవారు. ఇప్పుడు విజయసాయిరెడ్డి రెండో వ్యక్తిగా తయారయ్యారు.

ఆయన మాటలకు విలువ ఇచ్చి స్పందించడం అంటే మన సమయాన్ని మనం వృథా చేసుకోవడమే. చూడండి, శుభ్రంగా సాయంత్రం వేళ ప్రశాంతంగా కూర్చున్నాం. ఇలాంటి సమయంలో ఆ పనికిమాలిన మాటల గురించి ఎందుకు మాట్లాడాలి? దానివల్ల నా సమయం వృథా అవ్వడమే కాకుండా, అసలు విషయాలైన ప్రజా సమస్యల నుంచి మన దృష్టి మళ్లుతుంది. ప్రజల సమస్యలు ఎన్నో ఉన్నాయి, వాటిపై దృష్టి పెట్టాలి. అంతేకానీ, ఇలాంటి వాటి కోసం కాదు. ఆయనకేదో అది పెద్ద విషయంలా అనిపిస్తే, దానికోసం ఒక ప్రెస్ మీట్ పెట్టుకోమనండి. బహిరంగంగా చెప్పుకోమనండి. అంతేగానీ, దానికోసం మేం సమయం కేటాయించం. అనవసరంగా ఇలాంటి విషయాల గురించి చర్చించి మన విలువైన సమయాన్ని పాడుచేసుకోవడం ఎందుకు? కాబట్టి, ఆ విషయం గురించి మళ్లీ మళ్లీ అడిగి మీ సమయం, నా సమయం వృథా చేయొద్దని కోరుతున్నాను" అని బొత్స పేర్కొన్నారు.

# సి ఎం చంద్రబాబు ను కలిసిన మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి

**-మార్కెట్ యార్డ్ సమస్యలపై వినతి పత్రం అందజేసిన బల్లా - సానుకూలంగా స్పందించిన సీఎం**



అనంతపురం బ్యూరో ఆగస్టు 30 నేటి శుభోదయ అనంతపురం నగరానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుమార్తె వివాహం నగరంలోని ఎం వై ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగింది.

ఈ వేడుకకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చిన సందర్భంగా శిల్పారామం హెలిప్యాడ్ వద్ద టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అనంతపురం మార్కెట్‌యార్డ్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి చైర్ పర్సన్ బల్లా పల్లవి తీసుకెళ్లడం జరిగింది. క్యాటిల్ మార్కెట్‌లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థతో పాటు పశువుల షెడ్ నిర్మాణం, మార్కెట్‌యార్డ్‌లో డాట్ మో కార్యాలయం వెనుక, నూతన ఫ్రూట్ షాపుల ముందు భాగంలో కవర్డ్ షెడ్ నిర్మాణం తదితర అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించడం జరిగిందని మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ బల్లా పల్లవి తెలిపారు.

# అమృతమూర్తి పల్లె ఉమాకు ఘన నివాళులు

**-పల్లె ఉమా ఒక వ్యక్తి కాదు.. ఒక వ్యవస్థ -8వ వర్ధంతి సందర్భంగా జనసంద్రంగా మారిన పల్లె వ్యవసాయ క్షేత్రం**





అనంత పురం బ్యూరో ఆగస్టు 30 నేటి శుభోదయ పేదల జీవితాల్లో వెలుగులు నింపిన అమృతమూర్తి, సేవామూర్తి, దివంగత పల్లె ఉమా 8వ వర్ధంతి సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం రాప్తాడు మండలం ప్రసన్నాయనపల్లి సమీపంలోని పల్లె వ్యవసాయ క్షేత్రంలోని పల్లె ఉమా ఘాట్ వద్ద జరిగిన వర్ధంతి కార్యక్రమం జనసంద్రంగా మారింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి, పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి, మనుమడు వియాన్, మనుమరాలు వన్యా, కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి, ఆయన సతీమణి సౌభాగ్యరాణి తదితర కుటుంబ సభ్యులు పల్లె ఉమా ఘాట్ వద్ద పుష్పాంజలి ఘటించి అశ్రు నివాళులు అర్పించారు. వెనుకబడిన రాయలసీమ విద్యాభివృద్ధికి విశేష కృషి పల్లె ఉమా కేవలం ఒక వ్యక్తి కాదని.. ఒక వ్యవస్థ అని కుటుంబ సభ్యులు, అభిమానులు కొనియాడారు. వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో విద్యాభివృద్ధికి ఆమె చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. పేద విద్యార్థులకు అండగా నిలవడంతో పాటు అనేక కుటుంబాలకు ఆపన్నహస్తం అందించిన ఆమె సేవలు ఎప్పటికీ మరువలేనివన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపిన దైవస్వరూపురాలిగా పల్లె ఉమా ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆమె అందించిన ఆత్మీయత, అభిమానం, ఆదరణను ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. ప్రజలే దేవుళ్లుగా భావించే పల్లె కుటుంబం.. ప్రజలే దేవుళ్లుగా భావించే పల్లె పల్లె ఉమాకు నివాళులు అర్పించేందుకు పుట్టపర్తి నియోజకవర్గం నుంచే కాకుండా ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, పార్థసారథి, ఎమ్మెల్యేలు ఎంఎస్ రాజు, దగ్గుపాటి వెంకటప్రసాద్, ధర్మవరం టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర మాంసపు ఉత్పత్తుల కార్పొరేషన్ చైర్మన్ ప్రకాశ్ నాయుడు, కార్యక్రమానికి హాజరైన ప్రజ సర సరుకులురాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు శ్రీనివాసమూర్తి, ఏడీసీసీ బ్యాంక్ ✓ సరుకులు,దుస్తుల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ప్రజ సర సరుకులు అందజేశారు. ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లాల నుంచి వేలాది మంది పల్లె అభిమానులు ,కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు,పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# “చంద్రబాబు లోకేష్ పవన్ కళ్యాణ్ ట్యాక్స్ తో ఆక్వా రైతులు అప్పులపాలు




తాడేపల్లిగూడెం ఆగస్టు 30 (నేటి-శుభోదయ)169 జీవో 57 జీవో ఇచ్చి రైతులను మభ్య పెట్టారని అప్పడా మాజీ వైస్ చైర్మన్, తాడేపల్లిగూడెం నియోజకవర్గం వైసిపి ఇంచార్జ్ వడ్డి రఘురామ్ నాయుడు అన్నారు. తాడేపల్లిగూడెంలో వైసీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫీడ్ రేట్లు ఫిబ్రవరిలో నాలుగు రూపాయలు ఇచ్చి, 12 రూపాయలు పెంచారని దుయ్యబట్టారు. ఇప్పుడు ఏకంగా 14 రూపాయలు పెంచాలని చూస్తున్నారన్నారు. అప్పడా చైర్మన్ గా ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో ఫీడ్ రేటు నాలుగు రూపాయలు తగ్గించమంటే మేము తగ్గించేది లేదని ఫీడ్ కంపెనీలో రెండు రూపాయలు తగ్గించాయన్నారు. వారి మధ్య లాలూచీ ఏమిటో అదేమిటో పెరుమాళ్ళకే ఎరుక అంటే రైతు సంఘాల ముసుగులో కొంతమంది పార్టీలకు కొమ్ము కాస్తు రైతులను మోసం చేస్తున్నారన్నారు. కేజీకి 14 నుంచి 15 రూపాయలు పెంచడం అంటే క్వింటాకు15000/– పెరుగుతుందన్నారు. ఇటువంటి ప్లానింగ్ సిచువేషన్ ఎప్పుడు లేదన్నారు. అప్పడా చట్టాన్ని తుంగలో తొక్కారని, ఎస్.కె రెట్టింగ్ కంపెనీ సెప్టెంబర్ ఒకటి నుంచి వనామీపై ఐదు రూపాయల 70 పైసలు, టైగర్ ఫ్రాన్ ఫీడ్ పై మూడు రూపాయలు 80 పైసలు పెంచుతున్నట్లు ప్రకటన చేసిందన్నారు. రాష్ట్రంలో ఫీడ్ కంపెనీలు ఏకంగా 14 రూపాయలు ఎలా పెంచుతారని ప్రశ్నించారు. ఫీడ్ రేట్లు వారానికి ఒకసారి నెలరోజులకు ఒకసారి పెంచటం దీనికి సంకేతమన్నారు. ఆక్వా రైతుల కష్టాలు జగన్మోహన్ రెడ్డికి చెప్పుకోవడంతో భీమవరం పర్యటించి రైతులకు అండగా నిలిచారన్నారు. జగన్మోహన్ రెడ్డి పర్యటనతోనే రొయ్య రేట్లు పెరిగాయని రైతులు అంటున్నారన్నారు. 169 జీవో పేరుతో రైతులను మోసం చేస్తున్నారు 0.90 నుంచి 0.95 వరకు పవర్ ఫ్యాక్టర్ ఉండాలని మెలిక పెట్టారన్నారు. పాలకొల్లులో మంత్రులు సమావేశం పెట్టి రైతులకు ఏదో చేసినట్టు 57 జీవోపై హడావిడి చేశారన్నారు. 57 జీవో లో ఏముంది రంగం కుదేలు అవుతుందన్నారు. ఆక్వా ఫీడ్ ధరలు పెంచటం అంటే ఫీడ్ కంపెనీలుజేబులు నింపే కార్యక్రమం ఇదన్నారు. 40 ఏళ్ల రాజకీయ అనుభం ఉన్న చంద్రబాబు అప్సాడా చట్టం తీసుకురాలేదు అంటే రైతులపై ఆయనకున్న చిత్తశుద్ధి ఏమిటో అర్థం అవుతుందన్నారు. పెంచాలనుకుంటున్న ఫీడ్ రేట్లు వెంటనే రోల్ బ్యాక్ చేయాలన్నారు. పవర్ ఫ్యాక్టరీ కోసం తెచ్చిన 169,59 జీవో గురించి చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో ఎందుకు ప్రస్తావించలేదన్నారు. ఆక్వా జోన్ తో సంబంధం లేకుండా రూపాయి నర్ర పవర్ సబ్సిడీ ఇస్తామని మీరు చెప్పలేదా అని ప్రశ్నించారు. వ్యవసాయ శాఖ మంత్రి గొడ్డలి పార్టీ అంటూ అనవసర వాగుడు వాగుతున్నారని, మీది వెన్నుపోటు పార్టీ అని ఎద్దేవాచేశారు. వెన్నుపోటు కి రైతులు అంటున్నారన్నారు. పవర్ ఫ్యాక్టర్ ఉండాలని మెలిక పెట్టారన్నారు. పాలకొల్లులో మంత్రులు సమావేశం పెట్టి రైతులకు ఏదో చేసినట్టు 57 జీవోపై హడావిడి చేశారన్నారు. ద్ధి ఏమిటో అర్థం అవుతుందన్నారు. పెంచాలనుకుంటున్న ఫీడ్ రేట్లు వెంటనే రోల్ బ్యాక్ చేయాలన్నారు. పవర్ ఫ్యాక్టరీ కోసం తెచ్చిన పేటెంట్స్ అండ్ రై ట్స్ మీవన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో ఆక్వా రంగానికి అండగా నిలిచారన్నారు. చంద్రబాబు లోకేష్ పవన్ కళ్యాణ్ ట్యాక్స్ తో ఆక్వా రైతులు అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## కార్యకర్తల ప్రతి కష్టంలోనూ అండగా టీడీపీ..!





వెల్దుర్తి, ఆగస్టు 30: టీడీపీ కార్యకర్తల ప్రతి కష్టంలోనూ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి భరోసా ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలో ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందిన టీడీపీ సభ్యత్వం కలిగిన కార్యకర్తల కుటుంబాలకు ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రమాద బీమా నగదు చెక్కులను ఆయన అందజేశారు. రెంటచింతల మండల కేంద్రానికి చెందిన పోలిశెట్టి వెంకటేశ్వర్లు, దుర్గి మండలం అడిగొప్పల గ్రామానికి చెందిన ఆరికట్ల వెంకట్రామయ్య రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారు. టీడీపీ కార్యకర్తల సంక్షేమ విభాగం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు సందర్భంగా కల్పించిన ప్రమాద బీమా పథకం ద్వారా వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున నగదు చెక్కులను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అందజేశారు. కష్టకాలంలో తమకు అండగా నిలుస్తున్న పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి మృతుల కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుమంత్ రెడ్డి, యాగంటి నరేష్, రామకృష్ణ, వడ్లవెల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



అనంతపురం బ్యూరో ఆగస్టు 30: నేటి శుభోదయ ఆర్టీసీ రీజినల్ చైర్మెన్ పూల నాగరాజు కుమారుడు జయరాజ్ గుంతకల్ ఎంఎల్ఏ గుమ్మనూరు జయరాం కుమార్తె విద్యా వివాహ వేడుకలకు అనంతపురం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఘన స్వాగతం పలికారు. అనంతపురం నగరంలోని శిల్పారామం వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుకు ఉమ్మడి అనంతపురం జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కూటమి పార్టీల నాయకులు,జిల్లా కలెక్టర్ ఆనంద్ ,ఎస్పీ జగదీష్ ,ఇతర జిల్లా అధికారులు సీఎం కు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ అభివృద్ధి, అనంతపురం జిల్లా ప్రగతికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రజలకు మెరుగైన పాలన అందిస్తోందని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనతో జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ఊతం లభిస్తుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు

# శ్రీ పోలేరమ్మ తల్లి ఆలయాభివృద్ధికి శ్రీవాణి నిధులు..!





వెల్దుర్తి, ఆగస్టు 30: కూటమి ప్రభుత్వ నేతృత్వంలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వాణి ట్రస్ట్ ద్వారా మంజూరైన రూ.40 లక్షల నిధులతో మండల పరిధిలోని బొదిలవీడు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ తల్లి ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి శంకుస్థాపన చేశారు. గర్భాలయానికి ఇరువైపులా ఏర్పాటు చేయనున్న ముఖ శిలాతోరణాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడం ద్వారా సమాజంలో శాంతి, సామరస్యం నెలకొంటాయని అన్నారు. ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజబోయిన మధు యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు కళ్లం రామాంజిరెడ్డి, కుర్రి శివారెడ్డి, మందలపు రామకృష్ణ, సాధనాల వెంకయ్య, ధర్మవరపు శ్రీనివాసరావు, గుండు కృష్ణమూర్తి, అడుసుమల్లి వీరయ్య, పుట్టా వెంకటేశ్వర్లు, బాణావత్ వెంకటేశ్వర్లు, పెదబాలు, కొండా నాయక్, చినబాలు తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల విద్య లేకపోతే మనిషికి మనుగడ లేదు

## -- కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్



మాచర్ల, (నేటి శుభోదయ న్యూస్) : విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని, నేటి పోటీ ప్రపంచంలో విద్య లేకపోతే మనిషికి మనుగడ లేదని కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ అన్నారు. కార్డ్స్ సంస్థ బాలబాట శాఖ ఆధ్వర్యంలో మాచర్ల వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన బాలబాట డీవోల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యతో పాటు విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించడం కూడా ఎంతో అవసరమన్నారు. మరో అతిథి, పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకుని భారతదేశానికి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. యువతలో వ్యక్తిత్వ వికాసం, సామాజిక చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న కార్డ్స్ సంస్థ సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డీడీ సువర్ణరాజు, గుంటూరు కార్డ్స్ సంస్థ డిగ్రీ కళాశాల ఎకనామిక్స్ లెక్చరర్ ఆదేయ్య తదితరులు పాల్గొని మాట్లాడారు. అనంతరం డీవోలకు పది రకాల కూరగాయల విత్తనాలను పంపిణీ చేశారు. బాలబాట డీవోలతో డ్రిల్ నిర్వహించి, బాలబాట ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా 36 మంది డీవోలకు ప్రొవిజన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలబాట ఆర్సీఓ పేరుపోగు ప్రసాదరావు, మాచర్ల బాలబాట ఎస్సీఓ కుక్కమూడి యాకోబు, రెంటచింతల ఏసీఓ కటికల రవి, డీవోలు (డెవలప్‌మెంట్ ఆర్గనైజర్స్) తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో పర్యటించిన వైసీపీ ఇన్చార్జి వడ్డీ రఘురామనాయుడు"



"తాడేపల్లిగూడెం ఆగస్టు 30 (నేటి–శుభోదయ)

తాడేపల్లిగూడెం రూరల్ మండలం పలు గ్రామాలలో తాడేపల్లిగూడెం వైసీపీ ఇంచార్జ్ వడ్డీ రఘురామ నాయుడు పర్యటించారు. ముందుగా మాధవరం గ్రామంలో పోలేరమ్మ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపా కటాక్షములు అందరికి కలుగజేయాలని ఆయన అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం మారంపల్లి గ్రామంలో పసుపులేటి వారి వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నవాబుపాలెం గ్రామానికి చెందిన దున్న అభిలాష్ వారి కుమార్తె పుష్పలాంకరణ కార్యక్రమంలో పాల్గొని అభిలాష్ కుమార్తెను ఆశీర్వదించారు. పెంటపాడు గ్రామ మాజీ ఉపసర్పంచ్ కొవ్వూరి ప్రసాద్ రెడ్డి, లంకా రాజశేఖర్, నల్లిమిల్లి విజయనంద రెడ్డి, మాజీ పంచాయతీ బోర్డు మెంబర్ మారంపూడి ఏసుదాసు, ద్వారంపూడి కిరణ్ కుమార్ రెడ్డి, రెడ్డి రమేష్ రెడ్డి, మాకినీడి సతీష్, పాలకోడేటి సురేష్, కండి బోయిన కృపావరం, మొఖమట్ల శ్రీనివాస్, చదలవాడ శ్రీనివాస్, తానేటి కుమార్ రాజా, బండారు రాంబాబు ఆయా గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అనంతపురంలో పర్యటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు





అనంత పురం బ్యూరో ఆగస్టు 30 నేటి శుభోదయ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదివారం అనంతపురం జిల్లా కేంద్రంలో పర్యటించారు. నగరంలోని శిల్పారామం వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ నుంచి బళ్లారి రోడ్డులో ఉన్న ఎంవైఆర్ కన్వెన్షన్ హాల్ కు మధ్యాహ్నం 02:59 గంటలకు చేరుకుని.. అక్కడ జరిగిన మాజీ మంత్రి గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుమార్తెకు ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు కుమారుడుల వివాహ మహోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశీర్వదించి.. వారికి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన వధూవరులు, గుంతకల్లు ఎమ్మెల్యే, ఆర్టీసీ జోనల్ చైర్మన్ కుటుంబ సభ్యులతో రాష్ట్ర ముఖ్యమంత్రి గారు గ్రూప్ ఫోటో దిగారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి శుభాకాంక్షలు తెలిపి బళ్లారి రోడ్డులో ఉన్న ఎంవైఆర్ కన్వెన్షన్ హాల్ నుంచి మధ్యాహ్నం 03:10 గంటలకు బయలుదేరి నగరంలోని శిల్పారామం వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ కు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక ఙ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా అజేయకుమార్, అక్షయల వివాహం: హాజరైన వైకాపా నేతలు



యాడికి ఆగస్టు 30 అనంతపురం జిల్లా రిపోర్టర్

బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల పరిధిలోని పెద్దపేట గ్రామంలో నిర్వహించిన అజేయకుమార్, అక్షయల వివాహ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి యాడికి మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ ఎం. సంజీవరాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేడుకకు విచ్చేసిన ఆయన పట్టువస్త్రాలు,మంగళద్రవ్యాలతో ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు చెక్క నాగప్ప, ఓబులేష్, లక్ష్మీదేవిలతో పాటు గ్రామ పెద్దలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న నాయకులు, ఆహూతులు నూతన దంపతులకు వేడుకకు విచ్చేసిన ఆయన పట్టువస్త్రాలు,మంగళద్రవ్యాలతో ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు చెక్క నాగప్ప, ఓబులేష్, లక్ష్మీదేవిలతో పాటు గ్రామ పెద్దలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న నాయకులు,వేడుకకు విచ్చేసిన ఆయన పట్టువస్త్రాలు,మంగళద్రవ్యాలతో ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు చెక్క నాగప్ప, ఓబులేష్, లక్ష్మీదేవిలతో పాటు గ్రామ పెద్దలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న నాయకులు, ఆహూతులు నూతన ఆహూతులు నూతనదివ్యాశీస్సులు అందించి, వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన వధూవరుల కుటుంబ సభ్యులు విచ్చేసిన ప్రతినిధులకు, నాయకులకు ఆత్మీయ స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన తుల్జాపూర్ స్వప్న



అనంత పురం ఆగస్టు 30 నేటి శుభోదయ

అనంతపురం నగరంలోని ఎం వై ఆర్ ఫంక్షన్ హాల్ లో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు కుమారుడు, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ కుమార్తె వివాహ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రావడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని శిల్పారామం హెలిప్యాడ్ వద్ద ఆంధ్రప్రదేశ్ వీరశైవ లింగాయత్, లింగ బలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ తుల్జాపూర్ స్వప్న మర్యాదపూర్వకంగా కలిశారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి



అనంతపురం బ్యూరో ఆగస్టు 30 నేటి శుభోదయ

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఆగస్టు 31వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ :ఆగస్టు 31వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. . మండల మరియు ఎన్.జి.ఎన్.డబ్ల్యూ స్థాయిలలో పి.జి.ఆర్.ఎస్. గ్రీవెన్స్ డేను నిర్వహించాలని ఆర్.డి.ఓలు, తహసీల్దార్లు మరియు పి.డి.ఓలకు సూచించడమైనది.

## యాడికిలో ఆధ్యాత్మిక శోభ: కన్నులపండువగా శ్రీ రాఘవేంద్ర స్వామి 335వ ఆరాధన మహోత్సవాలు





యాడికి ఆగస్టు 30 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రమైన యాడికి గ్రామంలోని రాఘవేంద్ర కాలనీలో వెంచేసియున్న శ్రీ రాఘవేంద్ర స్వామి దేవాలయంలో 335వ ఆరాధన మహోత్సవ ( యాడికిలో ఐదవ వార్షికోత్సవం ) వేడుకలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.

ఉదయం నుంచే ఆలయం భక్తజనసందోహంతో కిక్కిరిసిపోయింది. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, ఆగమ శాస్త్రోక్త పూజల నడుమ స్వామివారికి విశేష హోమ కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో జరిపారు. ఆ తర్వాత మధ్యాహ్నం విచ్చేసిన భక్తాదులందరికీ ఆలయ ప్రాంగణంలో భారీ ఎత్తున తీర్థప్రసాద వితరణ మరియు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం వేళ మంగళ వాయిద్యాల దివ్య నాదాలు, భక్తుల జయ జయధ్వానాల మధ్య శ్రీ రాఘవేంద్ర స్వామి వారి పల్లకి సేవను కన్నులపండువగా చేపట్టారు. యాడికి పురవీధుల గుండా అత్యంత కోలాహలంగా సాగిన ఈ ఊరేగింపులో భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ మహోత్సవ కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు పోసా చౌదయ్య, పామిశెట్టి శ్రీరాములు మరియు ఇతర కమిటీ సభ్యులు ముందుండి పర్యవేక్షించగా, గ్రామానికి చెందిన ప్రముఖులు, బంధుమిత్రులు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకను దిగ్విజయం చేశారు.

## సేవా కార్యక్రమాలతో సార్థకమైన కజ్జం సైదయ్య పుట్టినరోజు వేడుకలు



ఆగస్టు 30; నేటి శుభోదయ మాచర్ల: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ కజ్జం సైదయ్య పుట్టినరోజు సందర్భంగా ఆదివారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పుట్టినరోజు వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా, సమాజ సేవకు ప్రాధాన్యం ఇస్తూ పలువురు నాయకులు, కార్యకర్తలు కార్యక్రమాలు చేపట్టారు. దుర్గి మండలం ఆత్మకూరు అడ్డరోడ్డు వద్ద ఉన్న వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి, వృద్ధులకు ఆప్యాయతతో భోజనం అందించారు. అనంతరం మాచర్ల పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్లను పరామర్శించి, వారికి బ్రెడ్, యాపిల్స్, అరటిపండ్లు అందజేశారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, పేదల పట్ల మానవత్వాన్ని చాటడం ద్వారా కజ్జం సైదయ్య సేవా స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పిన్నంశెట్టి కృష్ణ, భక్తుల అనిల్, బోనాల చెన్న, సాయి, రాయుడు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ కజ్జం సైదయ్యకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.

## క్రీడలు అభివృద్ధికి కృషి చేద్దాం

**- ప్రభాకర్ బాబుకు ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఘన సన్మానం - మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఏపీ ఒలంపిక్ అసోసియేషన్**





అనంతపురం, ఆగష్టు 30, నేటి శుభోదయ : క్రీడలు అభివృద్ధికి అన్ని క్రీడా అసోసియేషన్లు ఐకమత్యంతో కృషి చేయాలని జిల్లాలో ఎంతోమంది ప్రతిభ ఉన్న యువ క్రీడాకారులు ఉన్నారని వారిని గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని క్రీడాభివృద్ధికి అందరి సహకారంతో ముందుకు వెళ్లాలని ఏపీ ఒలంపిక్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి అన్నారు. అనంతపురం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో ఇటీవల ఏపీ లాన్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపికైన ప్రభాకర్ బాబుకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ చౌదరి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ టెన్నిస్అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బాబ్జి ఖాదర్ బాషా, టైక్వాండో అసోసియేషన్ జిల్లా జాయింట్ సెక్రెటరీ వెంకటేశులు, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి గువ్వల శ్రీకాంత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, కుల్లాయి స్వామి, కిషోర్, రఘు, శ్రీనివాసులు, రవి, తిప్పయ్య, మురళి, నాగరాజు, రమేష్ రెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా సభ్యులు ఖాదర్, భాష, రమేష్, వెంకటకృష్ణ, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మచ్చ రామలింగారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో టెన్నిస్ అసోసియేషన్ రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధి చెందాలని ప్రభాకర్ బాబు నాయకత్వంలో మరిన్ని టోర్నమెంట్లు నిర్వహించి జిల్లాలో ప్రతిభ ఉన్న టెన్నిస్ క్రీడాకారులను గుర్తించి వారికి అన్ని విధాలుగా అండగా ఉండాలని మచ్చ రామలింగారెడ్డి అన్నారు. ప్రభాకర్ బాబు అనేక సంవత్సరాలుగా అనేక క్రీడా సంఘాల్లో పనిచేసిన అనుభవం ఉన్నదని, ఇప్పుడు టెన్నిస్ అసోసియేషన్ మరింత అభివృద్ధి చెందేందుకు ఈ ఎంపిక ఎంతగానో ఉపయోగపడుతుందని మచ్చ రామలింగారెడ్డి అన్నారు. సమావేశ అనంతరం ప్రభాకర్ బాబును మచ్చ రామలింగారెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఘనంగా సన్మానించి మెమొంటో అందజేశారు. పెద్ద ఎత్తున క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొని సన్మానించారు.

## వరుణ దేవుని కృపాకటాక్షాలు మెండుగా ప్రసరించాలి..!

**- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**





మాచర్ల టౌన్, ఆగస్టు 30: వరుణ దేవుని కృపాకటాక్షాలు రైతాంగంపై మెండుగా ప్రసరించి, పంటలు సమృద్ధిగా పండాలని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆకాంక్షించారు. మాచర్ల పట్టణంలోని జమ్మలమడక రోడ్డులో గల శ్రీ రామప్ప ఆలయంలో కొలువుదీరిన శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ చింతల రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో, సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్, ఫెర్టిసైడ్ మాచర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వరుణయాగం, ఘటాభిషేక మహోత్సవంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని విశేష పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు. రైతాంగం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి వ్యవసాయానికి అనుకూల పరిస్థితులు ఏర్పడాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పోలా శ్రీనివాసరావు, కార్యదర్శులు పులుసు లక్ష్మారెడ్డి, కొత్తా అమనాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ మేడం శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఉన్నం రామచంద్రయ్య, గౌరవ అధ్యక్షులు పోలీ చిన సత్యనారాయణ, ఎస్. శివారెడ్డి, పోలిశెట్టి ఆంజనేయులు, కొత్తా శ్రీనివాసరావు, మారం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ గంగానమ్మ సంబరాలు



గుడివాడ ఆగస్టు 30 నేటి శుభోదయ : గుడివాడలో శ్రీ గంగానమ్మ తల్లి సంబరాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో ప్రారంభమయ్యాయి. ఏడాదికి ఒకసారి జరిగే ఈ ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాలన్నీ విద్యుత్ దీపాలతో, తోరణాలతో శోభాయమానంగా అలంకరించారు. గుడివాడ వీధులన్నీ జనసందోహంగా మారాయి. ఈ ఉత్సవాల సందర్భంగా ఆలయానికి ప్రముఖుల రాకతో మరింత సందడి నెలకొంది. ఒకటవ పట్టణ సిఐ ,కొండపల్లి శ్రీనివాస్ , జనసేన పార్టీ ప్రముఖ నాయకులు పంచకర్ల అమర్, న్యాయవాది ఎస్. శ్యామ్ పలువురు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు వీరికి సాదర స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారికి మొక్కులు చెల్లించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గంగానమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని, పట్టణ ప్రజలకు అంతా మంచే జరగాలని ఆకాంక్షించారు. మహిళా భక్తులు సాంప్రదాయబద్ధంగా పట్టువస్త్రాలు ధరించి, నెత్తిన బోనాలతో, ఘటాలతో తరలివచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. మంగళవాయిద్యాలు, డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలతో ఆలయ ప్రాంగణాలు మార్మోగాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గట్టి ఏర్పాట్లు చేశారు. సంబరాలలో భాగంగా శోభాయమానంగా అలంకరించారు. గుడివాడ వీధులన్నీ జనసందోహంగా మారాయి. ఈ ఉత్సవాల సందర్భంగా ఆలయానికి ప్రముఖుల రాకతో మరింత సందడి నెలకొంది. ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు, భక్తిరంజని గీతాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పలువురు దాతల సహకారంతో ఉత్సవాలకు వచ్చిన భక్తులందరికీ మహిళా భక్తులు సాంప్రదాయబద్ధంగా పట్టువస్త్రాలుధరించి, నెత్తిన బోనాలతో, ఘటాలతో తరలివచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. మంగళవాయిద్యాలు, డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలతో ఆలయ ప్రాంగణాలు మార్మోగాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులుభారీగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ ధర్మకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు: విశేషంగా పాల్గొన్న గ్రామస్తులు

నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల పరిధిలోని పెద్దపేట గ్రామంలో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచే ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ అమ్మవారికి విశేష అభిషేకాలు, కుంకుమార్చనలు మరియు వర్ణరంజిత పూల అలంకరణలు అత్యంత కన్నులపండువగా జరిపారు. దర్శించుకున్నారు. గ్రామ సుభిక్షం, ప్రజల ఆయురారోగ్యాలు కాపాడాలని ఈ సందర్భంగా అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో విచ్చేసిన



భక్తాదులందరికీ తీర్థప్రసాదాల వితరణ చేశారు. ఈ పూజా మహోత్సవంలో గ్రామానికి చెందిన పెద్దలు, యువకులు, మహిళలు మరియు పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దివ్యాశీస్సులు అందుకున్నారు..

# రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు త్రివిక్రమరావు పిలుపు





ఒంగోలు, ఆగస్టు 30, నేటి శుభోదయ ::: తెలుగు కనపడాలి, తెలుగు వినపడాలి, తెలుగు నిలబడాలి అన్న ఆశయంతో పని చేస్తున్నామని మండలి వెంకటకృష్ణారావు అధికార భాషా సంఘం, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు పూల త్రివిక్రమరావు అన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించిన ప్రకాశం తెలుగు వెలుగులు-2 కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రపంచ తెలుగు మహాసభలు బాలల కోసం ఏర్పాటు చేయటం హర్షించదగిన పరిణామం అని ప్రశంసించారు. పిల్లల్లో సృజనాత్మకత, వైజ్ఞానికమైన పరిజ్ఞానం, మూఢవిశ్వాసాలకు దూరంగా మరల్చడం, హేతువాద దృక్పథాన్ని తమ రచనలలో పొందుపరచాలని కోరారు. ప్రజలలో చైతన్యం రావాలి అంటే ఆ బాధ్యత కవులు రచయితలపైనే ఉన్నదని ఆ దిశగా ప్రయత్నం చేయాలని సూచించారు. అధికార భాష సంఘం ద్వారా ఇప్పటికే ఇంగ్లీషులో వెలువరిస్తున్నతున్నటువంటి జీవోలు తెలుగులో అమలు చేసేందుకు కృషి చేస్తున్నామని, ఆర్టీసీ బస్సుల మీద ఉన్న ఇంగ్లీష్ పేర్లను తెలుగులో ముద్రించాలని ఆర్టీసీ చైర్మన్ తో సంప్రదింపులు జరిపామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రులు తెలుగులోనే మాట్లాడుతున్నారని కొందరు జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వారి సమీక్షలు ఇంగ్లీషులో నిర్వహిస్తున్నారని వారు కూడా తెలుగులో సమీక్షలు నిర్వహించడం ద్వారా ఎవరి కోసం సమీక్షలు చేస్తున్నారో వారి తెలుసుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. డిసెంబర్ లో జరిగే నాలుగవ ప్రపంచ తెలుగు బాలల మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఆంధ్ర సరస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రపంచవ్యాప్తం చేయాలన్న సంకల్పంతో ప్రపంచ తెలుగు మహాసభలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. నాలుగవ ప్రపంచ తెలుగు మహాసభలు బాలల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న సందర్భంలో ప్రకాశం జిల్లా తెలుగు వెలుగులు పేరుతో ఇప్పటికే సుమారు 45 మంది ప్రముఖులపై ఉపన్యాస కార్యక్రమాలను ఏర్పాటు చేశామని అన్నారు. డిసెంబర్ 5వ తేదీ ప్రపంచ తెలుగు మహాసభలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తారన్నారు. 16 సంవత్సరాల లోపు బాల బాలికలు ఈ మహాసభలలో పాల్గొని కవి సమ్మేళనం, అష్టావధానం, సంగీతం, నృత్యం, నాటకం, బుర్రకథ, తోలుబొమ్మలాట తదితర కళారూపాలను ప్రదర్శిస్తారని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన అధికార భాషా సంఘం అధ్యక్షుడు పూల త్రివిక్రమరావును ఘనంగా సత్కరించారు. గజల్ శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ సభలో ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఎత్తపు కొండారెడ్డి, నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్లు డాక్టర్ మురళీధర్ రెడ్డి, శ్రీకాంత్, ప్రిన్సిపాల్ రామచంద్రుని రమేష్ కృష్ణ, ఆంధ్ర సారస్వత పరిషత్ జాతీయ సమన్వయకర్త కొల్లి రమావతి, జిల్లా అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు, ప్రముఖ రచయిత్రి చిట్టి లలిత తదితరులు పాల్గొన్నారు. ప్రకాశంజిల్లా తెలుగు వెలుగులపై ప్రముఖ కవులు రచయితలు సంగీత విద్వాంసులు ప్రొఫెసర్ డి. వెంకటేశ్వరరెడ్డి, చిలకపాటి వెంకట రంగారావు, ఉన్నం జ్యోతి వాసు, అన్నమనేని ప్రసాద్, అద్దంకి మురళీకృష్ణ, ఉదయగిరి, చల్లా నాగేశ్వరమ్మ, భాగీ కృష్ణమూర్తి, డాక్టర్ బీరం సుందరరావు, మిట్నసల శాంతారావు, ధేనుకొండ సుబ్బయ్య, డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, డాక్టర్ నూకతోటి రవికుమార్, ఎర్రాశాస్త్రి, జాలాది మోహన్, డివిఎస్ రామాచార్యులు, ఆర్.వి. రాఘవరావు, మంచికంటి వెంకటేశ్వరరెడ్డి, చందలూరి నారాయణరావు తదితరులు ప్రసంగించారు. ఉపన్యాసకులను రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు పూల త్రివిక్రమరావు, గజల్ శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు.

# ఏపీఆర్ జేఏసీ లో లేని ఆర్ఎంపీ వైద్యుడు

గుడివాడ, ఆగస్టు 30 నేటి శుభోదయ : అవనిగడ్డ మండలంలోని ఓ గ్రామంలో బాలికను తల్లిని చేసిన ఆర్ఎంపి అని వచ్చిన వార్తపై రూరల్ వైద్యుల సంక్షేమ సంఘం ఏపి ఇన్చార్జి రాష్ట్ర అధ్యక్షులు సాగిరాజు ఉదయభాస్కరరాజు ఒక ప్రకటన లో స్పందించారు. తమ సంఘంలోని సభ్యుడు కాదని పేర్కొన్నారు. మూడు ఫెడరేషన్లలో ఉన్న రాష్ట్రంలోని గ్రామీణ వైద్యులు ఏపీఆర్ జేఏసీ ఏపి గా ఏర్పడి తమ హక్కుల సాధనలో ఉన్నారన్నారు. ఎనిమిదో తరగతి చదివే బాలికను తల్లిని చేసిన ఆర్ఎంపి గ్రామీణ వైద్యుడు జేఏసీ సభ్యుడు కాదని అన్నారు. కొన్ని దశాబ్దాల క్రితమే గుంటూరు జిల్లా నుంచి కృష్ణా జిల్లా వచ్చిఆ వైద్యుడు సంఘాల కనుసన్న ల్లో పనిచేసిన దాఖలాలు ఎక్కడా లేవని అన్నారు. రాష్ట్రంలోని గ్రామీణ వైద్యులందరూ ఏపీఆర్జేఏసీ నియమ నిబంధనలను ప్రామాణికంగా చేసుకుని ప్రాథమిక వైద్యం అందిస్తున్నారని సాగిరాజు చెప్పారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

## - పెళ్లికి వెళ్తుండగా బైక్‌ను ఢీకొట్టిన కారు..





విశాఖపట్నం జిల్లా నేటి శుభోదయ ఆగస్టు : 30 పెందుర్తి గోపాలపట్నం పెట్రోల్ బంక్ నుంచి వేపకుంట వైపు వెళ్లే ప్రధాన రహదారిపై ఆదివారం ఒక ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వివాహ వేడుకకు వెళ్తుండగా జరిగిన ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు వివరాల్లోకి వెళ్తే నాయుడు తోటలోని లక్ష్మీ కళ్యాణ మండపంలో జరుగుతున్న ఒక వివాహానికి హాజర య్యేందుకు జస్వంత్ (24), రిజ్వాన్ (24) అనే ఇద్దరు యువకులు బైక్‌పై బయలు దేరారు వారు ప్రధాన రహదారిపై వెళ్తుండగా, వెనుక నుంచి అతివేగంగా వచ్చిన ఒక గుర్తుతెలియని కారు వారి బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే కారు డ్రైవర్ వాహనంతో సహా అక్కడి నుంచి పరా రయ్యాడు ఈ ప్రమాద తీవ్రతకు రిజ్వాన్‌కు శరీరంలో పలుచోట్ల తీవ్ర గాయాలు కాగా, జస్వంత్ చేతికి బలమైన గాయమైంది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పెందుర్తి ట్రాఫిక్ పోలీసులు తక్షణమే ఘటన స్థలానికి చేరుకున్నారు. వారు క్షతగాత్రులకు ప్రాథమిక సహాయం అందించి, అంబులెన్స్‌లో స్థానిక బెహరా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ వారికి అత్యవసర చికిత్స అందుతోంది. బైక్‌ను ఢీకొట్టి ఆపకుండా వెళ్ళిపోయిన ఆ అజ్ఞాత కారును గుర్తించేందుకు పోలీసులు రంగంలోకి దిగారు ఈ ప్రమాద తీవ్రతకు రిజ్వాన్‌కు శరీరంలో పలుచోట్ల తీవ్ర గాయాలు కాగా, జస్వంత్ చేతికి బలమైన గాయమైంది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పెందుర్తి ట్రాఫిక్ పోలీసులు తక్షణమే ఘటన స్థలానికి చేరుకున్నారు. వారు క్షతగాత్రులకు ప్రాథమిక సహాయం అందించి, అంబులెన్స్‌లో స్థానిక బెహరా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ వారికి అత్యవసర చికిత్స అందుతోంది.. రహదారిలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. ఈ ఘటనపై పెందుర్తి పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ముమ్మరం చేసినట్లు తెలిపారు.

# సేవా కార్యక్రమాలతో సార్థకమైన కజ్జం సైదయ్య పుట్టినరోజు వేడుకలు

మాచర్ల ఆర్ సి ఇన్చార్జ్ ఆగస్టు 30; నేటి శుభోదయ మాచర్ల: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ కజ్జం సైదయ్య పుట్టినరోజు సందర్భంగా ఆదివారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పుట్టినరోజు వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా, సమాజ సేవకు ప్రాధాన్యం ఇస్తూ పలువురు నాయకులు, కార్యకర్తలు కార్యక్రమాలు చేపట్టారు. దుర్గి మండలం ఆత్మకూరు అడ్డరోడ్డు వద్ద ఉన్న వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి, వృద్ధులకు ఆప్యాయతతో భోజనం అందించారు. అనంతరం మాచర్ల పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్లను పరామర్శించి, వారికి బ్రెడ్, యాపిల్స్, అరటిపండ్లు అందజేశారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, పేదల పట్ల మానవత్వాన్ని చాటడం ద్వారా కజ్జం సైదయ్య సేవా స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పిన్నంశెట్టి కృష్ణ, భక్తుల అనిల్, బోనాల చెన్న, సాయి, రాయుడు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ కజ్జం సైదయ్యకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.





# ల్యాబ్ టెస్టుల్లో ఏం తేలింది?

**- ఎవరెస్ట్, ఎల్‌జీ ఇంగువపై నిషేధం - నాణ్యతా లోపాలతో తాత్కాలిక బ్యాన్ - భారత ఆహార భద్రతా సంస్థ చర్యలు**

**- మార్కెట్‌లో ఉన్న ఉత్పత్తులూ వెనక్కి - 3 రకాల ఎవరెస్ట్ మసాలాల్లో నాణ్యతలేమి**




నేటి శుభోదయ ఆగస్టు : 30 న్యూఢిల్లీ : నాణ్యతాపరమైన లోపాల కారణంగా ప్రముఖ మసాలా దినుసుల తయారీ కంపెనీలు ఎవరెస్ట్ ఫుడ్ ప్రోడక్ట్స్, లాల్‌జీ గోధూ (ఎల్‌జీ)లపై భారత ఆహార భద్రతా ప్రమాణాల సంస్థ కొరడా ఝుళిపించింది. ఆయా కంపెనీల 'ఇంగువ' అమ్మకాలపై శనివారం తాత్కాలిక నిషేధం విధించింది. మార్కెట్‌లో ఇప్పటికే ఉన్న స్టాక్‌ను స్వచ్ఛందంగా వెనక్కి తీసుకోవడంతో పాటు ఉల్లంఘనలపై వివరణ ఇవ్వాలని, భవిష్యత్తులో సంబంధిత ఆహార ప్రమాణాలను ఎలా పాటిస్తారో తెలుపుతూ ఒక కార్యాచరణ ప్రణాళికను సమర్పించాలని ఆదేశించింది. నిబంధనలు పాటించే వరకూ నిషేధం అమల్లో ఉంటుందని పేర్కొంది. తప్పులను సవరించుకోకుంటే తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అదేవిధంగా ఎవరెస్టు సంస్థకు చెందిన ఎగ్ కర్రీ మసాలా, చికెన్ మసాలా, గరం మసాలా ఉత్పత్తుల తయారీలోనూ నిబంధనలు పాటించడం లేదని ఎఫ్ఎస్ఎస్ఏఐ గుర్తించింది. అయితే ఆ ఉత్పత్తుల అమ్మకాలపై ప్రస్తుతానికి ఎలాంటి నిషేధం విధించలేదు. ల్యాబ్ టెస్టుల్లో ఏం తేలింది? ఓ వినియోగదారుడి ఫిర్యాదు మేరకు మహారాష్ట్ర, గుజరాత్‌లోని ఎవరెస్ట్, ఎల్‌జీ యూనిట్లలో ఉన్న ఇంగువ శాంపిల్స్‌ను ఎఫ్ఎస్ఎస్ఏఐ పరీక్షించింది. నిబంధనల ప్రకారం.. కాంపౌండెడ్ ఇంగువలో కనీసంగా 5శాతం ఆల్కహాల్-సోలబుల్ ఎక్స్‌ట్రాక్ట్ ఉండాలి. అయితే ఎఫ్ఎస్ఎస్-2011 నిబంధనలకు విరుద్ధంగా ఆయా శాంపిళ్లలో 0-3శాతం మాత్రమే ఉన్నట్లు పరీక్షల్లో తేలింది. అంటే అవసరమైన దాని కంటే 30-40శాతం తక్కువగా ముడి ఇంగువను ఉపయోగిస్తున్నారని ఎఫ్ఎస్ఎస్ఏఐ తెలిపింది. ఎల్‌జీ యూనిట్ నుంచి సేకరించిన ఆరు రకాల ముడి ఇంగువలో 15-32శాతం పిండి పదార్థం (స్టార్చ్) ఉన్నట్లు గుర్తించారు. ఇది గరిష్ఠ పరిమితి అయిన 1 శాతం కంటే చాలా ఎక్కువ కావడం గమనార్హం....

## గాయత్రి కళాశాల విద్యార్థి పోగొట్టుకున్న ఆభరణాలు, ల్యాప్‌టాప్‌ను గంటల వ్యవధిలోనే రికవరీ...

**- పిఎమ్ పాలెం క్రైమ్ పోలీసులకు ఉన్నతాధికారుల అభినందనలు.**





విశాఖపట్నం జిల్లా నేటి శుభోదయ ఆగస్టు : 30 మధురవాడ గాయత్రి కళాశాలలో బి.టెక్ చదువుతున్న గొర్లి దినేష్, ఆయన సోదరి శరణ్య ఆదివారం తెల్లవారు జామున 2:14 గంటల ప్రాంతంలో ప్రయాణించిన ఆటోలో తమ బ్యాగ్‌ను మర్చిపోయారు. అందులో బంగారు చైన్,చెవి దిద్దులు, బ్రాస్‌లేట్,రెండు ఫాస్ట్‌ట్రాక్ వాచీలు,ల్యాప్‌టాప్ ఉన్నాయి. బాధితుల ఫిర్యాదుతో వెంటనే స్పందించిన క్రైమ్ ఎస్ఐ ఎస్.సూర్యప్రకాష్,పిసి రవి నాయక్ సంఘటనా స్థలానికి చేరుకుని,ఆటో యూనియన్ సహకారంతో ఆటో డ్రైవర్‌ను గుర్తించారు. బ్యాగ్‌లోని విలువైన వస్తువులను సురక్షితంగా స్వాధీనం చేసుకుని బాధితులకు అందజేశారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి సొత్తును రికవరీ చేసిన ఎస్ఐ సూర్యప్రకాష్,సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన గాజువాక పోలీసులు..!!




విశాఖపట్నం జిల్లా నేటి శుభోదయ ఆగస్టు : 30 గాజువాక పోలీస్ స్టేషన్‌లో ఇన్స్పెక్టర్ సిహెచ్ వాసు నాయుడు ఆధ్వర్యంలో స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సిహెచ్ వాసు నాయుడు మాట్లాడుతూ, రౌడీషీటర్లు గతాన్ని విడిచిపెట్టి సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి అసాంఘిక, నేర కార్యకలాపాలకు పాల్పడకుండా చట్టాన్ని గౌరవిస్తూ జీవించాలని సూచించారు. కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మంచి మార్గంలో నడవాలని తెలిపారు. ఎవరైనా తిరిగి నేరాలకు పాల్పడినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు

## శ్రీ కనకదుర్గమ్మ వారికి 11 లక్షల విలువైన బంగారు జడ కానుక సమర్పణ



విజయవాడ, ఆగస్టు 30 (నేటి శుభోదయ):- ఇంద్రకీలాద్రి పై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ వారికి పాలక మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ కుటుంబం అమ్మవారి అలంకరణ కోసం ప్రత్యేకంగా ఒక బంగారు జడను తయారు చేయించారు. రూ. 11 లక్షల వ్యయంతో రూపొందించిన ఈ బంగారు జడను ఆదివారం ఉదయం రాజగోపురం ప్రాంగణంలోని కళా వేదిక వద్ద ఆలయ మర్యాదలతో ఈ కార్యక్రమం జరిగింది. మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి ఈ స్వర్ణ ఆభరణాన్ని ఆలయ ఈవో కు,అర్చకులకు అందజేసినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.

## ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక




విజయవాడ, ఆగస్టు 30 (నేటి శుభోదయ):- ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ కు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయలలో తో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## తోటి వారికి సహాయం చేయడంలో సిద్ధార్థ వాకర్స్ క్లబ్ ఆదర్శం



విజయవాడ, ఆగస్టు 30 (నేటి శుభోదయ):- ఎటువంటి సంఘటన జరిగినా వెంటనే స్పందించే అందరికి ఆదర్శంగా సిద్ధార్థ వాకర్స్ క్లబ్ సభ్యులు నిలుస్తున్నారని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కోనియాడారు. ఇటీవల అనారోగ్యానికి గురైన సిద్ధార్థ వాకర్స్ క్లబ్ సభ్యుడు, ఫోటోగ్రాపర్ పోలూరు హనుమంతరావుకు క్లబ్ సభ్యులు అందరూ కలిసి రూ.2,07,157లను సేకరించి ఎమ్మెల్యే గద్దె చేతుల మీదుగా హనుమంతరావు కుటుంబ సభ్యులకు ఆదివారం ఉదయం అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తోటి వారికి సహాయం చేయడంలో సిద్ధార్థ వాకర్స్ క్లబ్ సభ్యులు ఎల్లప్పుడు ముందుంటున్నారని చెప్పారు. క్లబ్‌లో జరిగే కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను తీసే ఫోటోగ్రాపర్ హనుమంతరావు అనారోగ్యానికి గురికావడంతో వైద్య చికిత్సల నిమిత్తం ఈ విధంగా సుమారు రూ.2 లక్షల 7 వేలను సమీకరించి వారి కుటుంబసభ్యలకు అందచేయడం అభినందనీయమని అన్నారు. తాను కూడా హనుమంతరావు కుటుంబసభ్యులకు అండగా ఉండేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వారికి ఆర్థిక సహాయం అందేలా చూస్తానని ఎమ్మెల్యే గద్దె హామీ ఇచ్చారు. హనుమంతరావు కుటుంబమ సభ్యులకు అన్ని విధాల క్లబ్ సభ్యులు అండగా ఉండాలన్నారు. హనుమంతరావు త్వరగా కోలుకుని పూర్తిస్థాయి ఆరోగ్యంగా తిరిగి రావాలని గద్దె ఆకాంక్షించారు. తాతినేని శ్రీహరి మాట్లాడుతూ హనుమంతరావు కుటుంబసభ్యులకు ఈ విధంగా ఆర్థిక సహాయం అందచేయడం సంతోషంగా ఉందన్నారు. అసోసియేషన్ సభ్యులు చేసిన సహాయానికి తోడుగా ఎమ్మెల్యే గద్దె కూడా సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందచేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీతామహాలక్ష్మి, జొన్నలగడ్డ ప్రభాకర్, జె.శ్రీనివాసరావు, గంగుల గోపాల కడియాల సాంబశివరావు, గద్దె రమేష్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ,డాక్టర్ అజయ్ కుమార్, జీఆర్‌ఎన్.గుప్తా, శేగు వెంకటేశ్వర్లు, పాలడుగు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, ఆగస్టు 30 (నేటి శుభోదయ):- కరాటేలో శిక్షణ పొందడం ద్వారా ఆత్మస్థైర్యాన్ని సొంతం చేసుకోవచ్చని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ చెప్పారు. ఆదివారం ఉదయం పటమట సోనోవిజన్ షోరూం సమీపంలో ఉన్న కరాటే శిక్షణ శిబిరంలో కరాటేలో ప్రతిభ చూపిన క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవం జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే గద్దె ముఖ్య అతిథిగా హాజరై ప్రతిభ చూపిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరాటేలో శిక్షణ పొందడం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసికంగా కూడా చాలా దృఢంగా ఉంటారని తెలిపారు. కరాటేలో శిక్షణ పొందడం ద్వారా ఆత్మస్థైర్యం కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. ఇలాంటి మంచి కోర్సులో శిక్షణ ఇస్తున్న బ్రహ్మానందం గారికి, తమ పిల్లలకు శిక్షణ ఇప్పిస్తున్న తల్లిదండ్రులకు ఆయన అభినందనలు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా బ్రహ్మానందం కరాటేలో శిక్షణ ఇవ్వడమే కాకుండా ఆయన కుమారుడు, కుమార్తె కూడా ఈ కరాటేలో శిక్షణ ఇస్తున్నారని అన్నారు. కరాటే కోర్సు నేర్చుకుంటున్న యువతకు మంచి భవిష్యత్తు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. తాను నేర్చుకున్న కళ మరింత ఎక్కువ మందికి ఉపయోగపడాలని ఉద్దేశంతో బ్రహ్మానందంగారు ఎంతోమందికి శిక్షణ ఇస్తున్నారని చెప్పారు. అలాంటి క్రీడకు భవిష్యత్తులో మరింత ఎక్కువ మంది శిక్షణ పొందాలని గద్దె పేర్కొన్నారు.డాక్టర్ బ్రహ్మానందం మాట్లాడుతూ ఎమ్మెల్యే గద్దె ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని చెప్పారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్స్ సాధించారని అన్నారు. నియోజకవర్గంలోని ఏ రోడ్డులో చూసినా ఆయన అందజేసిన సహాయ కార్యక్రమాలు కనిపిస్తూ ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పి.మల్లేశ్వరరావు, డాక్టర్ కిలారి నాగశ్రీనాథ్, సిహెచ్.పూర్ణ, ఉప్పాడ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై భక్తులను అలరించిన ‘కూచిపూడి నృత్య ప్రదర్శన’

విజయవాడ, ఆగస్టు 30 (నేటి శుభోదయ):- ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య సాంస్కృతిక వేదిక “ధర్మపథం” కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ?హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కూచిపూడి కళాకారిణి శ్రీమతి ఎమ్. పావని బృందం సాయంత్రం 6:30 గంటల నుండి ప్రదర్శించిన శాస్త్రీయ నృత్య రూపకాలు, ముద్రలు , భావయుక్తమైన అభినయాలు అమ్మవారి దర్శనార్థం విచ్చేసిన భక్తజనాన్ని మంత్రముగ్ధులను చేశాయి. ?ఈ కార్యక్రమంలో కళాకారులు ప్రదర్శించిన పలు దివ్య స్తోత్రాలు, కీర్తనల నృత్య అంశాలు విశేష ప్రశంసలు పొందాయి. జగన్మాతను కీర్తిస్తూ ‘ఓం సర్వాణి’ నృత్య రూపకంతో ప్రదర్శనను శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ? ఆదిశంకరాచార్య విరచిత ప్రసిద్ధ ‘గణేశ పంచరత్నం’ స్తోత్రానికి వినాయకుని లీలా విశేషాలను ప్రతిబింబిస్తూ చేసిన నృత్యం శోభాయమానంగా సాగింది. జగజ్జననిని కొనియాడే ముత్తుస్వామి దీక్షితార్ కృతి ‘హిమగిరి తనయే హేమలతే’ కు మనోహరమైన అభినయాన్ని ప్రదర్శించారు. ? శ్రీకృష్ణుని దివ్య లీలలను వర్ణించే ‘గోవర్ధన గిరిధర గోవిందా’ కీర్తనకు లయబద్ధమైన పాదన్యాసాలతో ఆహుతులను పరవశింపజేశారు. ? జగన్మాత కనకదుర్గమ్మ దివ్య శౌర్యాన్ని, రౌద్ర సౌందర్యాన్ని కళ్లకు కడుతూ ప్రదర్శించిన ‘మహిషాసుర మర్దిని స్తోత్రం’ నృత్య విన్యాసాలు భక్తులలో భక్తి భావాన్ని ఉప్పొంగించాయి. ?సనాతన ధర్మ ప్రచారం, సాంప్రదాయ భారతీయ కళలను ప్రోత్సహించే దిశగా దేవస్థానం వేదిక కల్పిస్తున్న ‘ధర్మపథం’ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన కళాబృందాన్ని ఆలయ అధికారులు, అర్చకులు, వైదిక కమిటీ సభ్యులు ఘనంగా అభినందించారు. ఆలయ మర్యాదల ప్రకారం శ్రీ అమ్మవారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను అందజేసి సత్కరించారు.



# అందరి సహకారంతోనే అంధరహిత సమాజ నిర్మాణం సాధ్యం





వేముల,(నేటి శుభోదయ న్యూస్) : పులివెందుల పట్టణం లోని గీత మందిరం లో నిర్వహించిన మానవతా స్వచ్ఛంద సంస్థ నెల వారి సమావేశంలో జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్రసేకరణ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో మనవతా స్వచ్ఛందం సంస్థ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్రసేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు మాట్లాడుతూ అంధత్వ నిర్మూలనకు నేత్రదానం అత్యంత గొప్ప మానవతా సేవ అని పేర్కొన్నారు. మరణానంతరం దానం చేసే రెండు నేత్రాలు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించి వారి జీవితాల్లో వెలుగులు నింపగలవని తెలిపారు. నేత్రదానం చేసేందుకు 9966509364 కి సంప్రదించి సమాజంలోని ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన పెంపొందించుకుని, తమ కుటుంబ సభ్యులను కూడా నేత్రదానానికి ప్రోత్సహించాలని కోరారు. అంధరహిత సమాజ నిర్మాణం ప్రభుత్వాలు లేదా సంస్థల వల్ల మాత్రమే సాధ్యం కాదని, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, మానవతావాదులు, దాతలు అందరూ కలిసికట్టుగా పనిచేసినప్పుడే ఆ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో మానవతా స్వచ్ఛంద సంస్థల సభ్యులు, సేవాభావం కలిగిన దాతలు నేత్రదాన ఉద్యమానికి తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. నేత్రదానం ద్వారా మరణానంతరం కూడా జీవితాలకు వెలుగునిచ్చే అవకాశం లభిస్తుందని, ప్రతి కుటుంబం నేత్రదాన ప్రతిజ్ఞ చేసి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మానవత అధ్యక్షులు కృష్ణారెడ్డి, కెనరా బ్యాంక్ విశ్రాంత మేనేజర్ రామచంద్రారెడ్డి , ఇంగ్లీష్ అకాడమీ డైరెక్టర్ మైసూరా రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, కోశాధికారి హరిచంద్రారెడ్డి, కార్యదర్శి గురు ప్రసాద్,జిల్లా కార్యవర్గ సభ్యులు జి. చంద్రశేఖర్ రెడ్డి, రామాంజనేయ రెడ్డి, విశ్రాంత ఈ ఈ గంగిరెడ్డి, పెన్షనర్ల సంఘ అధ్యక్షులు ఏవి గోపాల్ రెడ్డి, విశ్రాంత జే టి ఓ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు భాష, క్రీడా దినోత్సవ వేడుకలు



రాజంపేట/నందలూరు. (నేటి శుభోదయ న్యూస్) : పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ మాట్లాడుతూ కేవలం పండితులకు మాత్రమే పరిమితమైన గ్రాంథిక భాషను పామరులకు సైతం చేరువ చేసేందుకు గిడుగు రామమూర్తి పంతులు చేసిన కృషి శ్లాఘనీయమని పేర్కొన్నారు. హాకీ మాంత్రి కుడుగా పేరు పొందిన మేజర్ ధ్యాన్ చంద్ ఒలింపిక్ క్రీడలలో తన ప్రజ్ఞ పాటవాలను ప్రదర్శించి దేశ గౌరవాన్ని ఇనుమడింప చేశారన్నారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయురాలు జి. గీత, 10వ తరగతి విద్యార్థి సయ్యద్ ఉమర్ ఉస్మాన్ అలీ జిల్లా స్థాయిలోనూ రాష్ట్ర స్థాయిలోనూ హైజంప్, షాట్ పుట్ లలో ప్రతిభ చూపిన కారణంగా వారిని శాలువా జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్లోరీ కిరణ్ ఉజాల, సిద్ధవటం రెడ్డి ప్రసాద్, రవి శంకర్ రెడ్డి, నాగిశెట్టి లక్ష్మీనారాయణ, సైతం చేరువ చేసేందుకు గిడుగు రామమూర్తి పంతులు చేసిన కృషి శ్లాఘనీయమని పేర్కొన్నారు. హాకీ మాంత్రి కుడుగా పేరు పొందిన మేజర్ ధ్యాన్ చంద్ ఒలింపిక్ క్రీడలలో తన ప్రజ్ఞ పాటవాలను ప్రదర్శించి దేశ గౌరవాన్ని ఇనుమడింప చేశారన్నారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయురాలు జి. గీత, 10వ తరగతి విద్యార్థి సయ్యద్ ఉమర్ ఉస్మాన్ అలీ జిల్లా స్థాయిలోనూ రాష్ట్ర జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్లోరీ కిరణ్ ఉజాల, సిద్ధవటం రెడ్డి ప్రసాద్,బోగా వెంకటసుబ్బయ్య, విజయ కుమారి, వల్లూరు మస్తాన్, రాజేంద్ర, దీపాల సురేష్, సుమలత, వెంకటరమణ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నగరపాలక ఎన్నికలలో కాంగ్రెస్‌దే విజయం

-ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: - 43వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశంలో బండి జకరయ్య





కడప, (నేటి శుభోదయ న్యూస్) : కడప నగర ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని, రాబోయే కడప కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాల్సిన అవసరం ఉందని కడప అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ బండి జకరయ్య అన్నారు. డీసీసీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి ఆదేశాల మేరకు కడప నగరంలోని 43వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆత్మీయ సమావేశం ఆదివారం రవీంద్రనగర్, లా కాలేజ్ సమీపంలోని గంగమ్మ ఆలయం న్యూ రోడ్‌లో నిర్వహించారు. 43వ డివిజన్ నాయకుడు దినకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి బండి జకరయ్య ముఖ్య అతిథిగా హాజరై నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. ఈ సందర్భంగా బండి జకరయ్య మాట్లాడుతూ, 43వ డివిజన్‌లో గతంలో వైఎస్సార్‌సీపీ గెలిచినా ప్రజలకు ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదనిలిలి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి 135 సంవత్సరాల చరిత్ర ఉందని, కడప నగర అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీకి కీలక పాత్ర ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో బుగ్గవంకపై ఐదు వంతెనల నిర్మాణం, కొత్త కలెక్టరేట్ భవనం, వై.వి.యు. యూనివర్సిటీ, స్టేట్ గెస్ట్ హౌస్, ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్, నూతన మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, రోడ్ల విస్తరణ తదితర అనేక అభివృద్ధి కార్యక్రమాలులిలి చేపట్టినట్లు ఆయన గుర్తు చేశారు. 43వ డివిజన్‌లో నెలకొన్న వీధి దీపాల సమస్య, డ్రైనేజీ సమస్య, చెత్త సమస్యలులిలి తదితర ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని బండి జకరయ్య హామీ ఇచ్చారు. వీధి దీపాలను అవసరమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. టీడీపీ, బీజేపీ, జనసేనలు ఒకవైపు, వైఎస్సార్‌సీపీ మరోవైపు పరస్పరం విమర్శించుకోవడంలోనే నిమగ్నమై ఉన్నాయని, దీనివల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదనిలిలి ఆయన అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల ఆదరణ పెరుగుతోందని, రాబోయే రోజుల్లో కడప నగరంలో కాంగ్రెస్ పార్టీ బలమైన ప్రత్యామ్నాయంగా ఎదుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.డివిజన్ సమస్యలను పరిష్కరించాలి 43వ డివిజన్ నాయకుడు దినకర్ మాట్లాడుతూ, లా కాలేజ్ వంతెన నిర్మాణాన్ని చేపట్టాలని, డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని, బుగ్గవంక వరద రక్షణ గోడ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. డివిజన్‌లో ప్రతి 40 అడుగులకు ఒక వీధి దీపం ఏర్పాటు చేయాలని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అబ్దుల్ రవూఫ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు కొత్తది కాదని, టీడీపీ, వైఎస్సార్‌సీపీ వంటి అనేక రాజకీయ పార్టీలు కాంగ్రెస్ నుంచి ఏర్పడినవేనని అన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని, ప్రజా సమస్యల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతోందని తెలిపారు. వీధి దీపాలు, చెత్త సమస్యలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతున్న అంశంపై కూడా దృష్టి పెట్టాలని కోరారు. జబీర్ అలీ మాట్లాడుతూ బుగ్గవంక పరిసర ప్రాంతాల నుంచి పాములు జనావాసాల్లోకి వస్తున్నాయని, డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. శ్యామలమ్మలిలి మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను దినకర్ దృష్టికి తీసుకువస్తే, బాధిత మహిళలకు న్యాయం జరిగే వరకు పోరాడతామని అన్నారు.లిఅబుతలహా మాట్లాడుతూ షామీర్

# ఇంటింటా టిడిపి ద్వారా ప్రభుత్వ విజయాలపై విస్తృత ప్రచారం





మదనపల్లె ఆగస్టు 30, (నేటి శుభోదయ న్యూస్) : జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ నాయకులు జాన్ బాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే షాజహాన్ భాష ఆదేశాలు మేరకు ఆదివారం 131వ పోలింగ్ బూత్ పరిధిలో ఇంటింటా తెలుగు దేశం కార్యక్రమం నిర్వహించారు. గడిచిన రెండేళ్లలో తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్ బాబు మాట్లాడు తూ ఇది మంచి ప్రభుత్వమని ప్రజలకు తెలిసేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నో సంక్షేమ పథకాలు తీసు కొచ్చారన్నారు. మదనపల్లె శాసన సభ్యులు షాజహాన్ భాష ప్రజల సమస్యల పరిష్కారం కోసం పెద్దపీట వేస్తూ నిరంతరం ప్రజా దర్బార్ నిర్వ హిస్తూ, నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తు న్నారన్నారు. పజలను ఎంతగానో ఆదుకున్నారని గుర్తు చేశారు.

# ఉద్యోగ--ఉపాధ్యాయ--పెన్షనర్లను మోసం చేసిన ప్రభుత్వం



రాజంపేట,(నేటి శుభోదయ న్యూస్) : మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, ఇప్పుడు వివిధ కారణాలు, శ్వేతపత్రాల పేరుతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీసే ప్రయత్నం చేయడం సరికాదని రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) రాష్ట్ర అధ్యక్షులు మల్లు రఘునాథ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఆదివారం రాజంపేటలో రీజియన్ లో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా పక్కన పెట్టడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను సాకుగా చూపుతూ వారి హక్కులను తగ్గించే ప్రయత్నం చేయడం ఆమోదయోగ్యం కాదన్నారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి అల్లం అశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వం శ్వేతపత్రాలు విడుదల చేయడం తప్పు కాదని, అయితే శ్వేతపత్రాల పేరుతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు రావాల్సిన న్యాయమైన ఆర్థిక ప్రయోజనాలను నిరాకరించడం మాత్రం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని అన్నారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి ఏదైనా ఉద్యోగులపై ఇచ్చిన హామీలు, గతంలో చేసుకున్న ఒప్పందాలు, చట్టబద్ధంగా లభించాల్సిన ప్రయోజనాలను గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అనంతరం మాజీ రాష్ట్ర సహా అధ్యక్షులు యు. జయరామయ్య మాట్లాడుతూ సిపిఎస్ విషయంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళు పూర్తయినా లక్షలాది ఉద్యోగులు, ఉపాధ్యాయుల భవిష్యత్ పెన్షన్‌పై పూర్తిస్థాయి స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడం తీవ్ర నిరాశ కలిగిస్తోందని అన్నారు. ఇటీవల 2004 సెప్టెంబర్ 1కు ముందు నియామక ప్రకటన వెలువడి,ఆ తర్వాత ప్రభుత్వ సేవలో చేరిన అర్హులైన ఉద్యోగులకు మాత్రమే ఒపీస్ లోకి మారేందుకు ఒకసారి అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం జీవో నెంబర్ .53 జారీ చేసిందని అయితే ఇది సీపీస్ పరిధిలో ఉన్న ప్రతి ఉద్యోగి ఎదుర్కొంటున్న సమస్యకు సంపూర్ణ పరిష్కారం కాదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిటీ కన్వీనర్ కే. సురేష్ బాబు మాట్లాడుతూ ఉద్యోగి తన జీవితంలో అత్యంత ఉత్పాదకమైన కాలాన్ని ప్రభుత్వ సేవకు అంకితం చేస్తున్నారని, పదవీ విరమణ అనంతరం గౌరవప్రదమైన జీవితం గడపడానికి భరోసా కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. పూర్వ రాష్ట్ర సహా అధ్యక్షులు వై. సుబ్రహ్మణ్యం రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ఇచ్చిన హామీలను సమగ్రంగా సమీక్షించి,మాత్రం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని అన్నారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి ఏదైనా ఉద్యోగులపై ఇచ్చిన హామీలు, గతంలో చేసుకున్న ఒప్పందాలు, చట్టబద్ధంగా లభించాల్సిన ప్రయోజనాలను గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అనంతరం మాజీ రాష్ట్ర సహా అధ్యక్షులు యు. జయరామయ్య మాట్లాడుతూ సిపిఎస్ విషయంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా లక్షలాది ఉద్యోగులు, ఉపాధ్యాయుల భవిష్యత్ పెన్షన్‌పై పూర్తిస్థాయి స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడం తీవ్ర నిరాశ కలిగిస్తోందని అన్నారు. ఇటీవల 2004 సెప్టెంబర్ 1కు ముందు నియామక ప్రకటన వెలువడి,ఆ తర్వాత ప్రభుత్వ సేవలో చేరిన అర్హులైన ఉద్యోగులకు మాత్రమే ఒపీస్ లోకి మారేందుకు ఒకసారి అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం జీవో నెంబర్ .53 జారీ చేసిందని అయితే ఇది సీపీస్ పరిధిలో ఉన్న ప్రతి ఉద్యోగి ఎదుర్కొంటున్న సమస్యకు సంపూర్ణ పరిష్కారం కాదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిటీ కన్వీనర్ కే. సురేష్ బాబు మాట్లాడుతూ పరిష్కరించాల్సిన తప్పు కాదని, అయితే శ్వేతపత్రాల పేరుతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు రావాల్సిన న్యాయమైన ఆర్థిక ప్రయోజనాలను నిరాకరించడం మాత్రం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని అన్నారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి ఏదైనా ఉద్యోగులపై ఇచ్చిన హామీలు, గతంలో చేసుకున్న ఒప్పందాలు, చట్టబద్ధంగా లభించాల్సిన ప్రయోజనాలను గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అనంతరం మాజీ రాష్ట్ర సహా అధ్యక్షులు యు. జయరామయ్య మాట్లాడుతూ సిపిఎస్ విషయంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా లక్షలాది ఉద్యోగులు,ఉద్యోగి తన జీవితంలో అత్యంత ఉత్పాదకమైన కాలాన్ని వాటి అమలుకు కాలపరిమితితో కూడిన కార్యాచరణ ప్రకటించాలని ఎస్టియు డిమాండ్ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ అదనపు ప్రధాన కార్యదర్శి రమణయ్య, పాల్గొన్నారు.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -“APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,“D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .